::: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన ::: (20.11.2020)

01. పల్లవి : సకల లోకేశ్వరులు సరుస చేకొనువాడు ।
అకలంకముగ పుష్ప యాగంబు ॥ ॥ సకల ॥

02. చరణం : వివిధ మంత్రములతో వేద ఘోషములతో ।
అవల తిరువాముడియు అంగనల ఆటతో ।
కవివందినుతులతో కమ్మ పూజలతోడ - ।
నవధరించీ పుష్ప యాగంబు ॥ ॥ సకల ॥

03. చరణం : కప్పురపుటారతుల ఘనచందనము తోడ ।
తెప్పల ధూపముల తిరువంది కాపుతో ।
ఒప్పు (గ) పణ్యారములు వొగి పెక్కువగలతో ।
అప్పడందీ పుష్ప యాగంబు ॥ ॥ సకల ॥

04. చరణం : తగు ఛత్ర చామర తాంబూలములతోడ ।
పగటుతో నీరీతి పదిపూజలందుకొని ।
జిగిమీరె చూడరే శ్రీ వేంకటేశ్వరుని ।
అగణితంబగు పుష్పయాగంబు ॥ ॥ సకల ॥

- - -